




సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న అభాగ్యుల జీవితాల్లో సిఎం సహాయ నిధి వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. మొత్తం 14 మంది కలిపి రూ. 13,68,719 అందజేశారు. లబ్ధిదారులు ఎంఎలఎకు ధన్యవాదాలు తెలిపారు. ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు గుడ్లూరు మండలం పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, పార్టీ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, బోయిళ్ల కొండపనాయుడు, గొంది నర్సింగరావు, పొడపాటి మహేష్, మాదాల రవికుమార్, సోమినేని కొండలరావు, రావుల రవి, నూతలపాటి బుల్లియ్య, పతంగి బాలకష్ణ, అవనిగడ్డ నాంచార్లు, యనమల రామారావు, మోదేపల్లి నారాయణ, ముచ్చు వేణు ఉన్నారు.



పల్లెల్లో క్రాంతి లేని సం'క్రాంతి'..!

-పొలాల్లోనే పంటలు
-ఆకాశన్నంటిన నిత్యావసర సరకుల ధరలు
-కరెంట్ ఛార్జీల మోత
-'అమ్మఒడి'రాలేదు..సంక్రాంతి కానుక లేదు

సంక్రాంతి..రాను రాను కాంత్రిని కోల్పోతోంది. పాడి పంటలు...కొత్త అల్లుళ్లు...కొత్త బట్టలు, అరిసెలు, గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు...రంగవల్లులతో మెరిసే పల్లెల్లో సంక్రాంతి కళ తప్పుతోంది. జిల్లాలో 80 శాతం పంట పొలాల్లోనే ఉంది. మరో నెల రోజుల తరువాత కోతకు వచ్చే అవకాశాలు కనిపిస్తోన్నాయి... ఎరువులు, పురుగుమందుల ధరలు పెరగడంతో రైతుల్లో ఆవేదన ఉంది. నిత్యావసర ధరలు భారీగా పెరిగిపోయాయి.. కరెంట్ ఛార్జీలు భారీగా పెంచి చేతిలో పెట్టారు. నెల్లూరు నగరంలోని ప్రజలు తమ గ్రామాలకు వెళ్లారు. ఉన్నంతలో అప్పులు చేసో..వడ్డీలకు తెచ్చో పండుగ చేసుకుంటున్నారు. టిడిపి ప్రభుత్వంలో ఇచ్చే సంక్రాంతి కానుక లేదు. వైసిపి ప్రభుత్వంలో వచ్చే అమ్మఒడి అందలేదు. ఇది పేదలకు కొంత ఆవేదన కలిగించే అంశం..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సంక్రాంతి అంటే పల్లెల్లో సందడే. రాను రాను కళ తగ్గుతోందనే చెప్పాలి. ప్రజల ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్నాయి. రైతులు పండించిన పంట సంక్రాంతికి ఇంటికి చేరేది. కల్లాలోనే అమ్మకాలు చేసేవారు. ఆర్థికంగా భరోసా ఉండేది. ఆరుగాలం పడించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉదయగిరి ప్రాంతంలో మాత్రమే ధాన్యం దిగుబడి చేతికొచ్చింది. మద్దతు ధర లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 80 శాతం పంట పొలాల్లోనే ఉంది. మరో నెల తరువాత వంట చేతికి వస్తుంది. ఇలాంటి సమయంలో పండుగ కళ కనిపించడం లేదు. నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. నూనెలు, పప్పులు, ఇతర వస్తువుల ధరలు ఆకాశాన్నంటు తున్నాయి.



నగరాలు, పట్టణాల్లోని బందువులు ఇళ్లకు రావడంతో అప్పులు చేసి, వడ్డీలకు తెచ్చుకొని పండుగలు చేసుకుంటున్నారు. సందెట్లో సడేమియా అన్నట్లు కరెంట్ ఛార్జీలు గత, ప్రస్తుత నెల భారీగా పెంచారు. ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదని, ప్రజలపై కరెంట్ ఛార్జీలు మోత మోగుతోందని సిపిఎం ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా వ్యాపితంగా ఆపార్టీ కరెంట్ బిల్లులు దహనం చేశారు. పేద, మధ్య తరగతి పండుగకు కొంత దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. అక్కడక్కడా కొన్ని గ్రామాల్లో కోడి పందేలు, ఎడ్ల, బండ్ల పోటీలు జరుగుతున్నాయి. ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోడి పందేలను నిషేదించింది. కలెక్టర్ ఇప్పటికే సమావేశం ఏర్పాటు చేసి హెచ్చరికలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని కొందరు పందేలను నడిపిస్తు న్నట్లు తెలుస్తోంది. 2014-19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదలు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో క్రిస్మస్, రంజాన్, సంక్రాంతి కానుకుల ఇచ్చేవారు. ఇది కొంత ఉపయోగంగా ఉండేది. కూటమి ప్రభుత్వంలో ఈ పథకాలను ప్రభుత్వం పక్కన పెట్టింది. 2019-24 కాలంలో వైసిపి ప్రభుత్వం సంక్రాంతి సమయానికి అమ్మఒడి , లేదా మహిళలకు ఇచ్చే రూ.18 వేలు చేతికి వస్తే దానితో పండుగలు చేసుకునే పరిస్థితులుండేవి. ఇప్పుడు ధరలు అందుబాటులో లేక పోవడం, పంటలు చేతికి రాకపోవడం, ప్రభుత్వ పథకాలు ఏం రాక పండుగ కొంత కళ తప్పిందనే చెప్పాలి.

నెల్లూరులో రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు

ప్రజాశక్తి-కోవూరు

సంక్రాంతి పర్వదినం రోజున నెల్లూరు జిల్లా కోవూరులో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు నిర్వహించారు. బాపట్ల, ఒంగోలు, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి, నెల్లూరు జిల్లాల నుంచి వచ్చిన ఎడ్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



పెరిగిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం



నెల్లూరులో..

ప్రజాశక్తి -నెల్లూరు

ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలని, అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు భోగి మంటల్లో కరెంటు బిల్లులు దగ్ధం చేసే కార్యక్రమం నిర్వహించారు. 54వ డివిజన్ జనార్ధన్‌రెడ్డి కాలనీ, సి పి ఎం శాఖ సభ్యులు కార్యకర్తలు భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను వేసి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపడంలో గత ప్రభుత్వం గాని నేటి ప్రభుత్వం గాని దొందు దొందే అని అన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్లతో కుమ్మక్కై, విద్యుత్ ఛార్జీలు అడ్డూ అదుపూ లేకుండా పెంచుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారాల మోపుతున్నారన్నారు. గత ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్మార్ట్ మీటర్లు పెట్టమని, పెడితే పగలగొట్టండి అని పిలుపు ఇచ్చారని,కరెంటు చార్జీలు కూడా పెంచబోమని ఇంకా తగ్గిస్తాము అని కూడా హామీలు ఇచ్చారని తీరా అధికారంలోకి వచ్చాక కస్టమర్ చార్జీలు,ఇంధన సర్దుబాటు చార్జీలు,ట్రూ అప్ చార్జీలు అంటూ దాదాపు లక్ష కోట్లకు పైగా ప్రజలపై బారాలు మోపడానికి సిద్ధమయ్యారన్నారు. అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఉద్యమాలను ఉధతం చేస్తామని హెచ్చరించారు. 54వ డివిజన్ శాఖ సభ్యులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో, ప్రజలపై రూ. 18 వేల కోట్ల రూపాయలు భారాన్ని వేస్తూ ప్రజల నడ్డి విరుస్తోందని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా విమర్శించారు. సోమవారం తోటపల్లిగూడూరు మండలం నరుకూరు సెంటర్లో ప్రజలపై విద్యుత్ భారాలను నిరసిస్తూ భోగిమంటల్లో కరెంటు బిల్లులను దహనం చేశారు. రాజా మాట్లాడారు. తక్షణమే ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాలన్నారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశు రామయ్య, దయాకర్, గణేష్, యాసిన్, శీను పాల్గొన్నారు.



తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై రూ. 18 వేల కోట్ల వేసిన భారాన్ని తగ్గించాలని కోరుతూ పట్టణంలో ఉప్పు చెరువులో భోగిమంటలలో కరెంట్ బిల్లులను దగ్ధం చేశారు. కందుకూరు పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, తాటిపర్తి రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వరు మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మృతుల్లో చిన్నారి

ప్రజాశక్తి గుడ్లూరురూరల్

గుడ్లూరు మండలం, చేవూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాద జరిగిన సంఘటన సోమవారం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు మృతిచెందగా, మరో మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. చెన్నై నుంచి కరీంనగర్ వెళ్తన్న కారు అతివేగంగా చేవూరు అడ్డ రోడ్డు వద్ద బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తన్న రావూరుకు చెందిన సరస్వతి, వెంకటేశ్వర్లు (54) ఎగిరపడ్డారు. ఈ సంఘటనలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో పయనిస్తున్న అద్విక రాజ్(4)అనే పాప కూడా మృతిచెందింది. కారులో ప్రయాణిస్తున్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని కావలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడ్లూరు పోలీసులు తెలిపారు.



21న 'గుండాల నరేంద్రబాబు' కు పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

కెవిఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గుండాల నరేంద్రబాబు తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 21వ తేదిన విజయవాడలోని కౌతా పూర్ణానంద విలాస్ వేదిక'లో నిర్వహించనున్న సాహిత్య సభలో ఈ పురస్కారం అందుకోనున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన ప్రముఖ అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ, బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ సూక్తి స్ఫూర్తి, వెన్నెల జలపాతం, తెలుగు భాష సాహిత్య కరదీపిక తదితర పుస్తకాలను ఆయన రచించారు. 500 కు పైగా బాలగేయాలను , వెయ్యికి పైగా సామాజిక చైతన్య గీతాలను రచించారు. ఆయనకు ఈ గౌరవం దక్కినందుకు పలువురు సాహిత్య వేత్తలు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని పలుకూరు గ్రామంలో నార్నే బాలయ్య మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆలిండియా సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్‌ను సోమవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటమిని సమానంగా స్వీకరించి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక సిఎం నారా చంద్రబాబునాయుడు క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో గతంలో ఉన్న స్పోర్ట్స్ రిజర్వేషన్ ను 2శాతం నుంచి 3శాతం పెంచినట్లు తెలిపారు. ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ వచ్చే 5 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ తీర్చిదిద్దేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కషి చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంపొందించి వారిని అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం ఎంతో కషి చేస్తుందన్నారు. ఇద్దరూ నాయకులు కాసేపు బాల్ బ్యాట్మెంటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, ఉన్నం భాస్కరరావు, యడపల్లి చంద్రయ్య ఉన్నారు.



బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

రుణాల మంజూరుకు దరఖాస్తులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని వెనుకబడిన తరగతులకు బిసి కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనెల 16వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎపి ఓబిఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజల మధ్య సత్సంబంధాలు పెంచి సుఖ సంతోషాలు పంచే మకర సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహలతో వర్ధిల్లాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా వారు నెల్లూరు పార్లమెంట్, కోవూరు నియోజకవర్గ ప్రజానీకం, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎంపి వేమిరెడ్డి దంపతులు

'కంచర్ల' సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి పండుగల్లో పెద్ద పండుగ అయిన సంక్రాంతిని ప్రతి ఒక్కోరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు



నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు నిర్వహించుకుంటున్న తొలి పండుగ సంక్రాంతి అని, ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలని నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ముందస్తుగా బోగి మంటలు వేశారు. చేజర్ల వెంకటేశ్వరరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి సోమవారం తెల్లవారు జామున బోగి మంటలు వేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి జిల్లా బిజినెస్ సెల్ అధ్యక్షులు దరిశి హరికష్ణ, టిడిపి కార్యాలయ కార్యదర్శి ఉరందురు సురేంద్రబాబు,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ జ్ఞానేంద్ర,18 వ డివిజన్ ఇంచార్జీ నెల్లూరు మురళీ, ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరేంద్ర,వేవర్స్ సెల్ నాయకులు ఆశం సురేష్,ఉయ్యాల మస్తానయ్య,పత్తిపాటి వెంగయ్య నాయుడు,గంగినేను రమేష్ నాయుడు ఉన్నారు.

జనసేన ఆధ్వర్యంలో..

జన సేన నాయకులు, ఎపి టిడ్కో చైర్మన్ వేముల పాటి అజయ్ కుమార్ సూచనలతో, సంక్రాంతి పండుగ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున గోమతి నగర్ లోని జనసేన జిల్లా కార్యాలయం లో భోగి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లి కార్జున యాదవ్ శుభాల సూచిక భోగి ని వెలిగించిన బోగి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. లాయర్ శ్రీరామ్ కష్ణా రెడ్డి, బోనుబోయిన ప్రసాద్. పవన్ యాదవ్,శెట్టి శ్రీనివాసులు, క్రాంతి నగర్ చంటి వాళ్ళ మిత్ర బందం,సునీల్, తరుణ్,చందు, హరి,సల్మాన్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో భోగి పండుగ ను సోమవారం నిర్వహించారు. ఉదయం 5 గంటలకు పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్ద భోగిమంటలు వేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య ఉన్నారు



కందుకూరులో..

జమిలి ఎన్నికలు ఇప్పట్లో జరగవు..


-ఢిల్లీలో గెలవడానికి దాన్ని వాడుకోవాలని బిజెపి యోచన
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు



తనను కలిసనవారితో మాట్లాడుతున్న బివి రాఘవులు

ప్రజాశక్తి-కందుకూరు

జమిలి ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలే లేవని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వగ్రామమైన కందుకూరు మండలం పెద్దమోపాడు గ్రామానికి ఆయన కుటుంబంతో వచ్చారు. ఈ సందర్భంగా రాఘవులును సిపిఎం నాయకులు తో పాటు మోపాడు గ్రామస్తులు, ఆయన అభిమానులు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా జమిలి ఎన్నికలపై వారికున్న అనుమానాలను రాఘవులుని అడిగారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ జమిలి ఎన్నికలు అనేవి బిజెపి రాజకీయ ఎత్తుగడగా అభివర్ణంచారు. ఇప్పట్లో జిమిలి ఎన్నికలు జరిగే అవకాశాలే లేవన్నారు. జమిలి ఎన్నికల పేరు చెప్పి ఢిల్లీ ఎన్నికల్లో గెలవాలనిబిజెపి ప్రయత్నిస్తుందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జమిలీ ఎన్నికలు అనేవి జరిగితే రాష్ట్రాలకు ఉన్న హక్కులు హరించబడ తాయన్నారు. దేశవ్యాప్తంగా ఒకే ఎన్నికలు జరిగితే ప్రాంతీయ పార్టీల మనుగడ కూడా ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదముందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు తీసుకొస్తున్న కొన్ని పరిశ్రమల వల్ల ఉపాధి అవకాశాలు పెద్దగా పెరిగే అవకాశాలు లేవన్నారు. గ్రీన్ ఎనర్జీ లాంటి వాటి వల్ల ఉద్యోగాలు ఎక్కువగా రావన్నారు. వెలుగొండ ప్రాజెక్టు లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరిగే అవకాశం ఉందని రాఘవులు వివరించారు. రాఘవలను కలిసిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య ,గుడ్లూరు సిపిఎం కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఉలవపాడు సిపిఎం కార్యదర్శి జీవీబీ కుమార్ తో పాటు సిపిఎం నాయకులు దామా కష్ణయ్య ,కొమరగిరి అంజయ్య ,కొట్టే వెంకయ్య ,కందుకూరు పట్టణ ప్రముఖులు దామాయ్య వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కాకు వెంకటస్వామి, మోపాడు గ్రామస్తులు ఉన్నారు.



బివి రాఘవులతో సిపిఎం నాయకులు, స్థానికులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - లింగసముద్రం : పాఠశాలల అభివద్ధిలో పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు అన్నారు. లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-2002 మధ్య చదివిని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆయన ఆయన పాఠశాలలో చదువుకొని వెళ్లినవారు అప్పుడు జరిగిన సంఘటనలను నెమర వేసుకుంటూ జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడానికి ఇటువంటి కార్యక్రమం దోహదపడుతుందన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ. 1,70,000 తో సైకిల్ స్టాండ్ నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు మాధవరావును, ఉపాధ్యాయులు కొండయ్యను పూర్వ విద్యార్థుల సత్కరించారు. సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో కలిసిన పూర్వ విద్యార్థుల



పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపిలో పదవులు పొందిన వారందరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి, పార్టీ బలోపేతానికి కృషి చేసి తిరిగి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునేందుకు నిర్విరామంగా కషి చేయాలని నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఇటీవల పార్టీ పదవులు స్వీకరించిన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బొగ్గవరపు వెంకటేశ్వర్లు సహకారంతో పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉంటే నిరాశ్రయులకు సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు. వేణుగోపాల స్వామి వారి దేవస్థానం జాయింట్ సెక్రెటరీ నల్లమల్లి ప్రసాదరావు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు ఉన్నారు.

15న పడవ పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 15వ తేదిన నెల్లూరు చెరువులో తెప్పలు,పడవల పోటీలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న తెప్పలు, పడవల పోటీలు లేక్వు కాలనీ5,6 వీధులలో ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే ఈ పోటీలకు సంబంధించి నగరంలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. బర్నా బస్ ఆధ్వర్యంలో ఈ పోటీలు సాగనున్నాయి

'నా మంచి మాట' శతకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : గణపతి వెంకట శేషగిరిరావు రచించిన నీతి శతకం "నా మంచి మాట " అనే పుస్తకాన్ని కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు చేతులు మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జనార్ధన స్వామి టెంపుల్ పాత కళ్యాణ మండపంలో జరిగింది . ఈసభకు అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక అధ్యక్షులు ఇనకొల్లు మస్తానయ్య అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న అంకమ్మరావు మాట్లాడారు. రచయిత ఈపుస్తకాన్ని వారి తల్లిదండ్రులు లక్ష్మీ నరసింహం,విమలమ్మలకు అంకితమిచ్చారు. కళ్యాణి భారతి అధ్యక్షులు వి.వి.శేషయ్య, ఐ.వి.నాగరాజు, యంవి. మురళీమోహనరావు, ఆర్.వెంకటేశ్వర్లు, ఎ.వి.ఆర్.మూర్తి, జి.వెంకటస్వామి, బండి గోవిందయ్య,డి. అనురాధ, ఎ.వేణుగోపాలరావు, చక్కా కేశవరావు, ముప్పవరపు కిషోర్ ,శింగరాజు శ్రీనివాసరావు, యం.వరప్రసాదరావు పాల్గొన్నారు.

ఆటల పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణం ఒకటో వార్డు గిరిజన సంఘం, మూడో వార్డు ఉప్పు చెరువులో ఐద్వా, ,సిఐటియు ఆధ్వర్యంలో ఆటలు పాటల పోటీలు జరిగాయి. సభకు కందుకూరు ఐద్వా పట్టణ అధ్యక్షురాలు ఎం పద్మ అధ్యక్షత వహించారు. పట్టణ కార్యదర్శి ఎస్‌కె మల్లికా మాట్లాడారు. ఆటలలో గెలుపొందిన వారికి మహిళా సంఘం జిల్లా నాయకులు ఎస్కే మున్వర్ సుల్తానా, సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి రామ్మూర్తి, ఎస్కే సల్మా ,సిఐటియు పట్టణ నాయకులు ఎస్ పవన్ కుమార్ ,ఎం ప్రసాద్, ఎస్‌ఏ గౌస్ ,ఎస్కే అస్మా, సుభాషిని బహుమతులు అందజేశారు. కార్యక్రంలో కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు నరసింహం,రమేష్ పాల్గొన్నారు.





సంక్రాంతి ఆటల పోటీలు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే సంక్రాంతి ఆటల పోటీలు సీతారాం ఏచూరి ప్రాంగణం గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో సోమవారం రెండో రోజు క్రికెట్ ప్రారంభం చేశారు. ఈ ప్రారంభోత్సవానికి డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు వాలీబాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ మల్లిక శ్రీనివాసులు ప్రారంభించి క్రీడాకారులను పరిచయ కార్యక్రమం చేసి ఆటను ప్రారంభించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఆర్గనైజర్ ఎ. హజరత్తయ్య , నందా శ్రీనివాసులు, రీఛార్డ్, పి. జిలానీబాషా, ఫయాజ్, రాహుల్, మహేష్ పి. శ్రీను అభిరామ్ నాయకులు నిర్వహించారు. రెండవ రోజు క్రికెట్ ఆటలో మొత్తం 16 టీమ్‌లు పాల్గొన్నాయి. ఎనిమిది మ్యాచ్ లు జరిగాయి. క్రీడాకారులు , కేడాభిమానులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఈ క్రీడలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామని తెలిపారు.



సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఖాదర్పూర్ గ్రామానికి చెందిన గువ్వల రత్నమ్మ కొంతకాలం మోకాళ్ల నొప్పులతో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆమె ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ 85వేలు చెక్కును మంజూరు చేయగా టిడిపి మండలాధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు ఆ చెక్కును ఆమె భర్తకు సోమవారం అందజేశారు.

నిత్యావసర సరుకులు వితరణ.

ప్రజాశక్తి-బిట్రగుంట

కాంద్ర యవనేస్తం వ్యవస్థాపకులు కాంద్ర సతీష్ నాయుడు ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం కి, రూ20 వేల రూపాయల విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణ గా సోమవారం అందజేశారు. గత మూడు సంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా అందజేస్తున్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని, ప్రతినెలా 1వ తేది మేము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆదరణ కేంద్రంలో మంచినీటి కోసం బోర్ వెల్ కూడా వేయించి అనాథలకు మంచినీటి సదుపాయం కల్పించి ఆదుకు న్నందుకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవాని, ఆదరణ కేంద్రంలోని అనాథలు పాల్గొన్నారు.



ఇందుకూరు పేటలో

పార్టీ బలోపేతానికి పని చేస్తా

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాపై ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకొని వైయస్సార్సీపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మావులూరి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మావులూరు శ్రీనివాసులు రెడ్డి ఇందుకూరుపేట మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మండలంలోని గంగపట్నం గ్రామంలో వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించి, ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి మూడోసారి మండల అధ్యక్షుడుగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఏకతాటిపై ఉండి నాయకులంతా కలిసి మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డీఎల్డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, బట్టేపాటి నరేందర్ రెడ్డి, నెల్లూరు జడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి,గూడూరు ప్రభాకర్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి, సిగినం సుబ్రహ్మణ్యం, నాయుడు సురేష్, మహీధర్ రెడ్డి, పంబాల జనార్దన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో వైసిపి మరింత బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా పార్టీ పట్టణ అధ్యక్షునిగా నియమితులైన నాగులపాటి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని మేకపాటి క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, సీనియర్ నాయకులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, లు నాగులపాటి ప్రతాప్ రెడ్డికి పార్టీ కండువా కప్పి పట్టణ అధ్యక్షునిగా నియమించబడినందుకు శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి సీనియర్ నాయకులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పలు మండలాలకు నూతన కన్వీనర్లను నియమించడం జరిగిందని, వారందరికి శుభాభినందనలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. అందరూ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డిని మున్సిపల్ పరిధిలోని 23 వార్డులకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులతో పాటు ఆత్మకూరురూరల్ మండల నాయకులు జడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, వైఎస్సార్సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి వల్లభనేని రాజేంద్ర తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రతాప్ రెడ్డిని సత్కరించి అభినందనలు తెలిపారు.

తనను నమ్మి ఆత్మకూరు పట్టణ అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

భోగిమంటల్లో కరెంటు బిల్లులు దహనం



పోతిరెడ్డిపాళెంలో



పాటూరులో



ఆత్మకూరులో



ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని సిపిఎం వివిధ పార్టీల శాఖలు భోగిమంటల్లో ట్రూ అప్ ఛార్జీ బిల్లులను సోమవారం దహనం చేశారు. మండలంలోని పాటూరు, గుమ్మళ్లదిబ్బ, పోతిరెడ్డిపాళెం, తదితర ప్రాంతాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారానికి రాకముందు బాదుడే బాదుడని ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని అనేక ఆందోళన చేసి అధికారానికి వచ్చిన తర్వాత ప్రతి నెలా కరెంటు బిల్లులు ట్రూ అప్ ఛార్జీలు కలిపి ప్రజలపై భారాలు మోపింది. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన తెలిపేందుకు భోగి పండుగ రోజున కరెంట్ బిల్లును మంటల్లో దహనం చేయడం జరిగింది. కార్యక్రమంలో గండవరపు శేషయ్య ,బుజ్జయ్య, పెద్దబ్బయ్య, మోహన్, సురేష్, విజయ్, రమేష్, మణి, తిరుపతి, లీలమ్మ, సంపూర్ణమ్మ, చిన్నమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై అదనపు భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో వేసి తమ నిరసన తెలిపారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఆత్మకూరు రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపు ధరలను, ట్రూ అప్ ఛార్జీలను నిరసిస్తూ భోగి మంటల్లో విద్యుత్ ఛార్జీల ప్రతులను తగులపెడుతున్నట్లు తెలిపారు. 2025 స్మార్ట్ మీటర్లను బిగించడం విద్యుత్ ఛార్జీల పెంపుదలను నిరసిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ కష్ణప్రసాద్, శ్రీనివాసులరెడ్డి, మజ్జిగ బ్రాహ్మారెడ్డి, తిరుపాల్ రెడ్డి, మహిళలు ఉన్నారు.

మాజీ ఎంఎల్ఎ మేకపాటి జన్మదిన వేడుకలు



ఆత్మకూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మర్రిపాడులో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహి ంచారు. పట్టణం లోని మేకపాటి క్యాంపు కార్యాలయం వద్ద భారీ కేక్ ను ఏర్పాటు చేసి కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కీర్తిశేషులు మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి రాజకీయ వారుసునికి నియోజకవర్గ రాజకీయాల్లో వచ్చిన మేకపాటి విక్రమ్ రెడ్డి అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందే విధంగా పాలన సాగించారని పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో ప్రజల ద్వారా చర్చించి మరి ప్రణాళికలు రూపొంది ంచారని, వాటిలో కొన్నింటిని ఆచరణలోకి సైతం తీసుకొచ్చా రన్నారు. ప్రభుత్వ సహకారానికి తోడు ప్రైవేట్ భాగస్వామ్యం ఉంటే మరింత త్వరగా అభివృద్ధి సాధించవచ్చుననే ఉద్దేశంతోనే ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ఏర్పాటు చేశారు. నియోజక వర్గాభి వృద్ధిలో తన పాత్రను సమర్థవంతంగా పోషించారని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు పార్టీని మరింత పటిష్టం చేసేలా ఆయన కార్యాచరణను రూపొందించారని, ఆయన ఆశయ సాధనకు తామంతా వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారీస్థాయిలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.వైసీపీ మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర రెడ్డి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ యాక్టివిస్ట్ సెక్రటరీ చిట్టెం శ్రీనివాసులు, సీనియర్ నాయకులు సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కావలి

తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అందరి కుటుంబాల్లో భోగ భాగ్యాలు, అష్టైశ్వర్యాలు, సిరి సంపదలు ప్రసాదించి పాడిపంటలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కావలి మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడారు.ప్రజల సుఖసంతోషాలను తాను మనస్ఫూర్తిగా కోరుకుంటూ కావలి నియోజకవర్గ ప్రజలకు వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియ జేశారు.



మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కెడ్డి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ కావ్య

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ ప్రజలకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కావలి నియోజక వర్గ ప్రజలకు సోమవారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారు విశేషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాలు వెల్లివిరియాలని, నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతోసుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. పెద్ద ఎత్తున నాయకులు ఎమ్మెల్యే కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్యే కు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.



ఉదయగిరిలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గ పల్లెల్లో ప్రతి ఇంట భోగి మంటల వెలుగులు భోగభాగ్యాలను నింపాలని ఇంటిల్లపాది ఎంతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలందరికీ, తెలుగు దేశం జనసేన నాయకులకు, కార్యకర్త లకు, ప్రభుత్వ అధికారులకు, మీడియా మిత్రులకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వింజమూరు లోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయ ప్రాంగణం లో భోగి మంటలు వేసి మనలోని చెడును ఈ భోగిమంటలలో కాల్చి మంచి అనే వెలుగులను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



పువ్వును అందిస్తున్న పోలీసులు

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని హసనాపురం పంచాయతీ కూడలిలోని కలిగిరి సంఘం రోడ్డు వెంట వెళ్తున్న వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ అవేర్నెస్ ప్రోగ్రాం ఎస్ఐ సైదులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధన పాటించాలని, వాటిని ఉల్లంఘించిన వారికి తప్పనిసరిగా జరిమాన విధిస్తామని, ద్విచక్ర వాహ నదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల న్నారు. అదేవిధంగా మొబైల్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మద్యపానం సేవించి వాహనం నడపడం చేయకూడదని, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, వాహనాలను నిర్ణీత వేగంతో నడపాలని, రోడ్డుకిరువైపులా పెడుతున్న వాహనాలను ఆపి, వారి చేతికి పుష్ప ముత్యాన్ని ఇచ్చి వారికి ట్రాఫిక్ రూల్స్ పట్ల అవేర్నెస్ కలిగించడం జరిగింది.

కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మధు, షేక్ షబ్బీర్, జి వెంకటేశ్వర్లు, జావీద్ పోలీస్ సిబ్బంది, హసనాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-దుత్తలూరు: మండలంలోని తెడ్డు పాడు గ్రామం నుంచి ఎస్ఐ పి .ఆదిలక్ష్మి సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల కాలంలో వాహన దారులు మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, వలన ప్రమాదాలకు గురి కావడం, ట్రాఫిక్ రూల్స్ పై సరైన అవగాహన లేకపోవడం, హెల్మెట్ ధరించక పోవడం వంటి ఆలాంటి వాటిపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే తలకు ఎటువంటి గాయం కాకుండా కొంత వరకు మన ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా మండలం లోని ద్విచక్ర వాహనం కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించి జాగ్రత్తగా మోటర్ సైకిల్ నడపాలని అన్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే మనపై ఆధారపడి బ్రతుకుతున్న మన కుటుంబం ఒంటరి అవుతుందన్నారు. ఎవరూ కూడా వాహనాలపై నిర్లక్ష్య వైఖరి వహించకూడదని, లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ ర్యాలీలో భాగంగా తెడ్డు పాడు గ్రామ సర్పంచ్ బోయపాటి వెంకట రత్నం,సీనియర్ నాయకులు రామకృష్ణ, దుత్తలూరు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పందిళ్లపల్లి సుబ్బారెడ్డి

పందిళ్లపల్లి సుబ్బారెడ్డి ఎంపిక

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

వైసిపి మండల కన్వీనర్ గా మూడోసారి అను మసముద్రం గ్రామానికి చెందిన పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి గారిని నియమించారు.గతంలో ఆయన ఆత్మకూరు కో చైర్మన్గా, జడ్పిటిసిగా, ఎంపీపీగా వ్యవహరించారు. అదేవిధంగా ఆయన సతీమణి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ జడ్పిటిసి సభ్యురాలుగా వైఎస్ఆర్సిపి పార్టీలోనే కొనసాగుతూ ఉన్నారు. ఈ సందర్భంగా ఆ దంపతులు మాట్లాడుతూ...వైసీపీ కన్వీనర్ గా నియమించినందుకు, పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, ఆత్మకూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గారికి, మండల వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు కతజ్ఞతలు తెలియజేశారు. మొదటినుంచి గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపాతమే లక్ష్యంగా పని చేశానని, ఆ లక్ష్యాన్ని మున్ముందు కొనసాగిస్తామని వెల్లడించారు. అదేవిధంగా ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న విక్రమ్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎడ్ల పందేల విజేతలు వీరే

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని కొత్తూరులో ఎడ్లపందేలు జరిగాయి. ఈ పోటీలో నెల్లూరు జిల్లా అల్లూరు మండలానికి చెందిన ఎస్ఎస్ బ్రదర్స్ ఎడ్ల జట్టు మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. ఈ బహుమతిని అనపల్లి అశోక్ రెడ్డి ధర్మపత్ని అనపల్లి సులోచనమ్మ జ్ఞాపకార్థం వారిచే రూ.40,000, వెండి కప్పును అందజేశారు. అదే విధంగా రెండో బహుమతి సాధించిన వరసిద్ధి వినాయక పొట్టేపాలెం ఎడ్ల జట్లుకు దండి వీరరాఘవయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి సుబ్బమ్మ, కుమారులు రూ.25,000లు అందజేశారు. కీర్తిశేషులు పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మారుతి నాగార్జున, కుటుంబ సభ్యులు వెండి కప్పును అందజేశారు. తృతీయ బహుమతి సాధించిన చాముండేశ్వరి సీ ఫుడ్స్ గంగపట్నం ఎడ్ల జట్టు సాధించారు. ఈ జట్టుకు రూ.20వేలను కీర్తిశేషులు గాదిరాజు ప్రభాకర్‌రావు, కుమారుడు సురేష్ బాబు జ్ఞాపకార్థం వారి తమ్ముడు గాదిరాజు భాస్కర్‌రావు తనయుడు జీవన్ కృష్ణ అందజేశారు. వెండి కప్పును కీర్తిశేషులు పొబ్బారెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డిలు అందజేశారు. నాల్గవ బహుమతి పాటూరు గ్రామానికి చెందిన పోలేరమ్మ తల్లి ఎడ్ల జట్టుకు రూ.15వేలను ఇంతా కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు ఇంతా శ్రీకాంత్ రెడ్డి, మల్లారెడ్డిలు అందజేశారు. వెండి కప్పును కీర్తిశేషులు సాయం వరదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కృష్ణచైతన్య తరపున మారుతీ నాగార్జున, నిఖిల్ అందజేశారు. ఐదవ బహుమతిని రంగనాయకులపేటకు చెందిన రంగనాథస్వామి ఎడ్లజట్టు కైవసం చేసుకుంది. రూ.10వేలను కీర్తిశేషులు గడ్డం చిన్న వెంగల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు వేణుచే పంపిణీ చేశారు. వెండి కప్పును కీర్తిశేషులు కైలాసం పద్మావతమ్మ జ్ఞాపకార్థం భర్త గోపాల్‌రెడ్డి అందజేశారు.



ఘనంగా ద్వార దర్శనం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని గాంధీపార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కామాక్షితాయి మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం శివముక్కోటి ఆరుద్ర నక్షత్ర పర్వదినం సందర్భంగా పాత్ణ కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో మహన్యాసపూరక రుద్రాభిషేక పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనం తరం గ్రామోత్సవ కార్యక్రమాన్ని కన్నులపం డువగా చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆస్ట్రేలియాలో నివసిస్తున్న సాయం కృష్ణచైతన్య, శ్రావణి దంపతులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి కృష్ణప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.



పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-కావలి

కావలి 23 వ వార్డులో సోమవారం ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కావలి పట్టణం 23వార్డులోని100 అడుగుల రోడ్డుపై ముగ్గులు పోటీ,పిల్లల ఆటలపోటీలు, స్లో సైకిల్, స్లో వాక్, వంటి పోటీలు నిర్వహించారు.పోటీ లో పాల్గొన్నవారికి ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలోమాజీమున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మల్లిశెట్టి విజయలక్ష్మి, యూత్ సభ్యులు పాల్గొన్నా



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

2025 నూతన సంవత్సర సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు, సయ్యద్ అక్బర్ బాషా వెయ్యి క్యాలెండర్లు ముద్రింపజేసి, ఆత్మకూరు జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ నలిసెట్టి శ్రీధర్ ఆత్మకూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆత్మకు నియోజకవర్గం ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్, అనిల్ కుమార్, యు. శ్రీనివాసులు, వెంకట్రావు, భాను చంద్ర, దొరస్వామి శెట్టి, హరి, మని, రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతునన మేకపాటి మా ల్యాద్రి నాయుడు

గిరిజనులకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి-దుత్తలూరు

నిరుపేద ప్రజలను ఆదుకోవడమే ధ్యేయమని మేకపాటి మా ల్యాద్రి నాయుడు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా దుత్తలూరు, మండలం నర్రవాడ బీసీ కాలని లో నివసిస్తున్న సుమారు 50 కుటుంబాలు నిరుపేదలైన వారిని గుర్తించి, వారికి దాతల సహకారంతో సంక్రాంతి పండుగ సందర్భంగా నేడు నూతన వస్త్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



క్రీడా ప్రాంగణం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సంక్రాంతి ఆటలపోటీల సందర్భాన్ని సోమవారం స్థానిక మున్సిపల్ బస్టాండ్ సెంటర్ వద్ద ఆది ఆంధ్ర పాఠశాలలో వాలి బాల్ క్రీడా ప్రాంగణాన్ని మహిళా సంఘం నాయకు రాలు కామ్రేడ్ కె .లక్ష్మమ్మ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొండ మూరి . హజరత్తయ్య, మాజీ మున్సిపల్ వైఫ్ చైర్మన్ షేక్ సందాని పి . జీలానీ, నాయకులు కామ్రేడ్ నందా శీను.ఆళ్ల హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.